# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 05.07.2025 | 24 క్యారెట్లు 9,87,200 | కిలో వెండి 1,19,900 | 24 °C | సంపుటి:3 | సంచిక:187

www.vishalabharati.com




## గ్రూపులు కడితే సహించబోము

- మీనాక్షితో అంతా సమన్వయం చేసుకోవాలి
- పార్టీ వ్యవహారాలపై బయట మాట్లాడరాదు
- కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక
- మంత్రుల సమన్వయ లోపంపై సీఎం అసహనం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనా నేతల చర్చ
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వాడీవేడీగా చర్చ



# మోదీ ప్రజలకు చెప్పేవన్నీ అబద్ధాలే

- గత ఎన్నికల్లో బీఆర్ఎస్ లేదా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఊహాగానాలు వినిపించాయి
- కాంగ్రెస్ ఆ రెండు పార్టీలను ఓడించి అధికారంలోకి వచ్చింది
- ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగసభలో ఖర్గే ప్రసంగించారు
- రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నుంచి ప్రతి కార్యకర్త కలిసిగట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గత ఎన్నికల్లో బీఆర్ఎస్ లేదా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఊహాగానాలు వినిపించాయి. కానీ కాంగ్రెస్ ఆ రెండు పార్టీలను ఓడించి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగసభలో కర్గే ప్రసంగించారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నుంచి ప్రతి కార్యకర్త కలిసిగట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అనే కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ సభను నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రధాని మోదీ తెలంగాణకు 11ఏళ్లలో ఏమీ ఇచ్చారో చెప్పాలన్నారు. మోదీ ప్రజలకు చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. తెలంగాణలో కులగణన దేశానికి రోల్ మోడల్ అని ఖర్గే తెలిపారు. పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఇలా కాంగ్రెస్ ఏం చెప్పిందో అది తప్పకుండా చేసిందని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాడతామని కాంగ్రెస్ అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. మోదీ, అమిత్ షా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ వాళు దేశానికి, తెలంగాణకు ఏమీ చేయలేదని.. నెహ్రూ, ఇందిరా గాంధీ హయాంలోనే దేశం చాలా అభివృద్ధి చెందిందని తెలిపారు. పాకిస్తాన్ ను ఏమో చేశామని చెప్పుకుంటున్న బీజేపీ నేతలు, యుద్ధాన్ని ఎందుకు ఆపారో చెప్పాలని ఖర్గే సవాల్ చేశారు. అమెరికా యుద్ధ నౌకల్ని పంపినా ఇందిరా బెదరలేదన్నారు. ఇందిరాగాంధీ పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేశారని, మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. 42 దేశాల్లో పర్యటించిన మోదీ ఇండియాలోని మణిపూర్ లో ఎందుకు పర్యటించడం లేదని నిలదీశారు. బీహార్ ఎన్నికల మీదున్న శ్రద్ధ దేశ భద్రత మీద లేదన్నారు. దేశం కోసం కాంగ్రెస్ లో చాలామంది ప్రాణాలు ఇచ్చారని, అలాంటివాళ్లు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లో ఉంటే చూపించాలని సవాల్ చేశారు. రాజ్యాంగం నుంచి దమ్ముంటే సెక్యూలర్, సోషలిస్ట్ పదాలను తీసేయాలన్నారు. సభకు ముందు, ఖర్గే గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సమావేశాలలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, స్థానిక ఎన్నికల సన్నాహాలు, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క 18 నెలల పనితీరును సమీక్షించారు.



# ప్రధాని మోడీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి!

- ప్రధాని మోడీ, కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఓపెన్ ఛాలెంజ్
- రైతు రాజ్యం ఎవరిదో పార్లమెంట్ లేదా అసెంబ్లీలో చర్చ పెడదాం
- రైతు రాజ్యం ఎవరిదో తేల్చుకుందామని సవాల్
- రైతు భరోసా స్కీమ్ విఫలమవుతోందని కొందరు గోతికాడి నక్కల్లా ఎదురు చూశారు
- 9 రోజులల్లోనే రైతు భరోసా నిధులు రైతులు ఖాతాల్లో జమ
- ఎల్బీ స్టేడియంలో టీపీసీసీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సమరభేరి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం పూరించారు. నాయకులంతా ప్రజల్లో ఉంటూ పార్టీ విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కొత్త వాచ్చిన వారితో ఎలాంటి సమస్య ఉండని వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయని అందరికీ పదవులు వస్తాయని చెప్పుకొచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన సామాజిక న్యాయ సభలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు మంచి

మిగతా 2లో

# ఎప్పటికైనా సీఎం అవుతా

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు
- ఎప్పటికైనా సీఎం అవుతానని ఆమె వ్యాఖ్యానించారు
- కొత్త పార్టీ పెట్టే ఉద్దేశం లేదని అన్నారు
- బీఆర్ఎస్‌ను కొన్ని దెయ్యాలు ఉన్నాయి
- కేటీఆర్‌తో వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు లేవు
- కేసీఆర్‌కు రాసిన లేఖను మీడియాకు లీక్ చేశారు

2





# కాటన్ బాక్సుల్లో కార్మికుల శరీర భాగాలు

- సిగాచీ పరిశ్రమలో 51 మంది కార్మికులు మరణించారు
- మరణించిన వారి శరీర భాగాలను గుర్తించారు
- డీఎన్ఏ పరీక్షల కోసం తరలిస్తున్నారు
- ఈ ఘటనపై బాధితుల కుటుంబాలు తీవ్ర ఆగ్రహం
- సిగాచీ యాజమాన్యం రూ.కోటి పరిహారం ప్రకటించినప్పటికీ, ఎండీ స్పందించలేదు

2

# రాష్ట్రంలో మారనున్న రోడ్ల రూపురేఖలు

- తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ చర్యలు
- 9 ఉమ్మడి జిల్లాల్లో రూ.6,478 కోట్లతో 373 రోడ్లను అభివృద్ధి
- హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ విధానంలో ఈ పనులు
- ఆగస్టు చివరి నాటికి టెండర్లు ఖరారు
- ఈ రోడ్లపై టోల్ గేట్లు ఉండవని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పెరుగుతున్న వాహనాల సంఖ్య, రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్ల విస్తరణకు ముందుకు వచ్చింది. ఈక్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్ మినహా తెలంగాణలోని మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో రూ.6,478 కోట్లతో 373 రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రెడీ చేస్తుంది. వీటిని హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్) విధానంలో అభివృద్ధి చేయనున్నారు. ఈరోడ్డు అభివృద్ధి పనులకు ఆగస్టు చివరి నాటికి టెండర్లు ఖరారు చేసి, సెప్టెంబర్ మొదటి వారంలో పనులు మొదలుపెడతారని అధికారులు

మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
5.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# గ్రూపులు కడితే సహించబోము



**హైదరాబాద్:** పార్టీలో అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. కొత్తపాత తేడా వద్దని.. త్వరలో అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక ఎన్నికలపై గాంధీభవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమైంది. తొలుత పాశమైలారం ఘటనపై నేతలు సంతాపం తెలిపారు. అనంతరం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలపై చర్చించారు. జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమాలపై సమాలోచనలు చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన అంశాలపై బయట ఎలాంటి విమర్శలు చేయొద్దని.. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమన్వయం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై సీరియస్ అయ్యారు. నలుగు రైదుగురు గ్రూపులు కడితే భయపడతారు అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను రాహుల్ గాంధీ.. నేను పట్టించుకోమని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా మంత్రులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని సీఎం వ్యాఖ్యానించారు. సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ కొత్త, పాత నేతల మధ్య సమన్వయం లేదన్నారు. కొత్తగా వచ్చినవారు పాతవారితో కలిసి వెళ్తే పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని దిశానిర్దేశర చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలన్నారు. పార్టీ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని హుకుం జారీ చేశారు. పార్టీ పదవులు భర్తీ చేయడంలో టీ-పీసీసీ చీఫ్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నరేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించామని చెప్పుకొచ్చారు. తాను టీ-పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 45 లక్షల మందితో క్రియాశీలక సభ్యత్వం చేయించానని గుర్తుచేశారు. యూత్ కాంగ్రెస్, కీఓ, పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు వరించాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రెండు లారీలు ఢీ.. ముగ్గురు సజీవదహనం

**మహబూబాబాద్:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మరిపెడ మండలం ఎల్లంపేట దగ్గర జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీ క్యాబిన్‌లో మంటలు చెలరేగడంతో ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ సజీవ దహనమయ్యారు. ఇవాళ తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. లారీల్లో ఒకటి గ్రానైట్ లోడుతో, మరొకటి చేపల దానాతో వెళ్తున్నాయని పోలీసులు వెల్లడించారు. ఒక లారీ విజయవాడ నుంచి గుజరాత్ వెళుతుండగా, మరో లారీ వరంగల్ నుంచి ఏపీ వైపు వెళ్తుందని తెలిపారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉందని.. దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు.

# ప్రధాని మోడీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి!

మొదటి పేజీ తరువాయి

చేయడమే ధ్యేయంగా పాలన సాగుతోందని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి కాంగ్రెస్ తప్పులు చేస్తే బద్నాం చేద్దామని చాలా మంది ఎదురు చూశారని అన్నారు. కానీ వారికి ఎక్కడా దొరక్కుండే ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. ఉద్యోగాల కల్పనలో కూడా ఎవరూ చేయని విధంగా చేశామని తెలిపారు. అన్నింటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని తెలిపారు.

**'ఎవరికి ఎవరి భయం వద్దు అందరికీ న్యాయం'**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా అంతా ఏకతాటిపైకి వచ్చి పని చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పక్క పార్టీ నుంచి వచ్చిన నేతలు, ఇప్పటికే ఉన్న నేతలతో విభేదాలు వద్దని సూచించారు. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరుగుతున్నాయని చెప్పారు. ప్రజల్లో ఉండి కష్టపడిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటానని వివరించారు. విభేదాలు పక్కన పెట్టి పార్టీ విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ ఎదుగుదల కోసం పని చేసవారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు రేవంత్ రెడ్డి. మహిళా రిజర్వేషన్ అమలు అవుతుందని వచ్చే ఎన్నికల్లో 50మందికిపైగా మహిళా నాయకులు అసెంబ్లీ అడుగు పెట్టబోతున్నారని అన్నారు. అందులో చాలా మంది మంత్రులు కూడా అవుతారని తెలిపారు. ఇప్పటి నుంచి ఆ దిశగా ఆలోచన చేసి ప్రజల్లో ఉంటూ పార్టీ విజయం కోసం పని చేయాలని సూచించారు.

**'ప్రత్యర్థుల విమర్శలు తిప్పికొట్టండి'**

కాంగ్రెస్ పార్టీని పలచన చేయడానికి, ప్రజల్లో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయడానికి సోషల్ మీడియా వేదికగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు రేవంత్ రెడ్డి. వాళ్లెవరూ తెలంగాణలో కానీ దేశంలో ఉండటం లేదన్నారు. విదేశాల్లో ఉంటూ ఇక్కడి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు. వాటికి గట్టిగానే కౌంటర్ ఇవ్వాలని చెప్పారు. ప్రతి ఒక్క నాయకుడు



కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని ప్రజల్లో తిరుగుతూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణుల దెబ్బకు కల్వకుంట గడీలు కుంటలు కుంటలు అయిపోవాలని పిలుపునిచ్చారు.

**'నిలబడ్డాం ప్రజలను నిలబెట్టాం'**

కాంగ్రెస్‌కు అధికారం మూన్నాళ్ల ముచ్చటే అని ఎద్దేవా చేశారని, వారిలో వారు కొట్టుకొని ప్రభుత్వాన్ని పడగొట్టేస్తారని విశ్లేషణలు చేశారని రేవంత్ గుర్తు చేశారు. కానీ విజయవంతంగా ప్రజలకు మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. విఫలం అవుతామని ఎదురు చూసిన వాళ్లకు ఇది ఎదురుదెబ్బ అని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయలేమని కూడా సవాళ్లు చేశారని తెలిపారు. విజయవంతంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని వివరించారు. రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనంటూ నాటి సీఎం ప్రకటించారని తాము మాత్రం ఎంత వరి వేస్తే అంత బోనస్ ఇస్తామనని చెప్పి రైతులను రాజులుగా చేశామన్నారు. మహిళలకు కూడా పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వారికి పథకాలు అందించడమే కాకుండా వారిని వ్యాపారవేత్తలుగా కూడా మారుస్తున్నామని అన్నారు. అన్నింటినీ వారినే భాగస్వాములను చేస్తున్నట్టు వివరించారు. ఆనాడు ఇందిరమ్మ పేదలను దృష్టిలో ఉంచుకొని ఇళ్ళు, భూములు ఇచ్చిందని.. ప్రతి పేదవాని ఇంట్లో ఏదో రకంగా ఇందిరమ్మ పేరు వినిపిస్తూనే ఉందని తెలిపారు. అందుకే తాము ఎలాంటి పథకాలు మొదలు పెట్టినా ఇందిరమ్మ పేరు పెడతామని, పేదవాళ్ళ కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ పేరు పెడితే ప్రతిపక్షాలు నానా యాగీ చేస్తున్నాయని మండిపడ్డారు. ఇందిరమ్మ వలెనే, ఆడపడుచులను తాము గౌరవిస్తామని.. అన్ని పథకాలలో మహిళలకే పెద్ద పీట వేస్తామని అన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూనే వారిలో స్కిల్‌ను కూడా డెవలప్ చేస్తున్నట్టు వెల్లడించారు. దీని కోసం ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు.

**'చర్చకు మోదీ, కేసీఆర్ ఎవరు వచ్చినా రెడీ'**

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఢిల్లీ నుంచి మోదీ, రాష్ట్రం నుంచి కేసీఆర్ ఎవరైనా వస్తే చర్చకు సిద్ధమని అన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజలను ఉన్నంత నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. నాడు ఇందిర ఆశయాలకు తగ్గట్టుగానే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేస్తున్నామని వివరించారు. నేడు ప్రతి రైతులు ఎంతోకొంత భూమి సాగు చేస్తున్నాడంటే నాడు ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలే కారణమని అన్నారు. అందుకే అలాంటి ఇందిర పేరును ఐదు రూపాయల భోజన పథకానికి పెడితే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వారిని బట్టలు ఊడదీసి కొడితే ఇందిరమ్మ గొప్పతనం తెలుస్తుందని ఘాటుగా స్పందించారు.

**'2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి బంగారు పతకాలు'**

వంద కోట్లకుపైగా జనాభా ఉన్న దేశంలో ఒలింపిక్స్‌లో పథకాలు సాధించకపోవడంపై రేవంత్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల ముందు ఇదో చిన్నచూపుగా అభిప్రాయపడ్డారు. అందుకే తెలంగాణలో స్పోర్ట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు రేవంత్ రెడ్డి. దీని కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. అందులో శిక్షణ పొందేవాళ్లు 2036 ఒలింపిక్స్‌లో కచ్చితంగా బంగారు పతకాలు సాధిస్తారని చెప్పారు.

# ఎప్పటికైనా సీఎం అవుతా: కవిత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాజకీయాల్లో మరోసారి కలకలం రేపేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన రాజకీయ ప్రయాణం, పార్టీ పరిస్థితులు, కుటుంబం గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎప్పటికైనా సీఎం అవుతానని ఆమె వ్యాఖ్యానించారు. అది చేరుకోవడానికి పది ఏళ్లు పట్టొచ్చు.. ఇరవై ఏళ్లు పట్టొచ్చు అని తెలిపారు.

**కొత్త పార్టీ..?**

అంతే కాకుండా తనకు కొత్త పార్టీ పెట్టే ఉద్దేశం లేదని, బీఆర్ఎస్ తన పార్టీ అని తెలిపారు. తన భవిష్యత్తు బీఆర్ఎస్‌తోనే అనుబంధంగా ఉంటుందని తెలిపారు. అయితే, పార్టీకి లోపల చోటు చేసుకున్న ఆంతరంగిక అసంతృప్తి విషయాలను కూడా ఆమె ఓపెన్ గానే చర్చించారు. బీఆర్ఎస్‌ను తినేస్తున్న కొందరు దెయ్యాలు ఉన్నాయని.. పార్టీ వ్యవస్థను లోపలి నుంచే పాడుచేస్తున్నారని ఆరోపించారు. అటువంటి వారిని పార్టీలో కొనసాగిస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

**కేసీఆర్‌కు లేఖ, కేటీఆర్‌తో పొలిటికల్ గ్యాప్..?**

తన తండ్రి కేసీఆర్‌కు రాసిన ఓ లేఖ మీడియాకు లీక్ ఎలా అయ్యిందో తెలియదన్నారు కవిత. ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే కేసీఆర్ వంటి వ్యక్తి అలాంటి పనులకు పాల్పడడని, కింది స్థాయి అధికారులు స్వయంగా చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. తన సోదరుడు కేటీఆర్‌తో వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు లేవని.. రాజకీయంగా మాత్రం లేఖ లీక్ అయిన దగ్గర నుంచి కొంత గ్యాప్ వచ్చిందని అంగీకరించారు.

**నిజామాబాద్ ఓటమి వెనుక పార్టీ నేతలే..?**

2019 లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా ఓడిపోవడానికి సొంత పార్టీ నేతలే బాధ్యత వహించారని కవిత ధ్వజమెత్తారు. లిక్కర్ స్కాం విషయంలో అరెస్ట్ అయిన సందర్భాలను కూడా ఆమె గుర్తు చేసుకున్నారు. కష్ట సమయంలో పార్టీ తనను ఒంటరిగా వదిలేసిందని ఆరోపించారు. వేధింపుల సమయంలోనూ పార్టీ పెద్దలు తనకు నిలబడి మద్దతివ్వకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆసక్తి ఉన్నట్టు వెల్లడించారు. ఇప్పటికే తన సొంత నియోజకవర్గంగా భావించే ప్రాంతాల్లో ప్రజలతో మమేకమవుతూ, బలమైన కమ్యూనికేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తన సామాజిక సేవా సంస్థ 'తెలంగాణ జాగృతి'ను మళ్లీ ఉజ్వలంగా ముమ్మరంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఈ క్రమంలోనే కవిత చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ గా హీట్ రాజేస్తున్నాయి. ముఖ్యమంత్రి అవ్వడమే తన లక్ష్యంఅంటూ చెప్పడం.. తెలంగాణ రాజకీయాలను మరో కొత్త మలుపు తిప్పడం ఖాయమంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో మారనున్న రోడ్ల రూపురేఖలు

మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. రానున్న మూడున్నరేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ 373 రోడ్లలో కొన్ని కొత్తగా నిర్మిస్తున్న రోడ్లు కాగా, మరికొన్ని చోట్ల ఇప్పటికే ఉన్న డబుల్ రోడ్లను నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. ఈ హ్యామ్ రోడ్లపై టోల్ గేట్లు ఉండవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. రోజుకు 10 వేల వాహనాలు ప్రయాణించే రోడ్లను హ్యామ్ విధానంలో ఎంపిక చేశామని తెలిపారు. అలానే హ్యామ్ విధానంలో అభివృద్ధి చేయనున్న రోడ్లపై ఇప్పటికే ట్రాఫిక్ రద్దీని అంచనా వేసి.. రద్దీ ఎక్కువ ఉన్న రోడ్లను గుర్తించారు. వీటిని నాలుగు వరుసలుగా నిర్మించాలని నిర్ణయించారు. హ్యామ్ విధానంలో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు నాలుగు విధానాలను పరిశీలిస్తున్నారు. మొదటిది ఉమ్మడి జిల్లా వారీగా రోడ్లను నిర్మించడం. దీని ప్రకారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 909 కి.మీ మేర 46 రోడ్లు, నల్లగొండలో 699 కి.మీ మేర 53 రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. రెండవది ప్యాకేజీల వారీగా పనులు చేయడం. మొత్తం కిలోమీటర్లను 14 ప్యాకేజీలుగా విభజించారు. ప్యాకేజీలు పెద్దగా ఉంటే రెండుగా విభజించాలని నిర్ణయించారు. మూడవది సర్కిళ్ల వారీగా పనులు చేయడం. మొత్తం కిలోమీటర్లను 16 ప్యాకేజీలుగా విభజించారు. నాల్గవది క్లస్టర్ల వారీగా పనులు చేయడం. దీని ప్రకారం 27 ప్యాకేజీలుగా విభజించవచ్చు. సర్కిళ్ల ప్రకారం పనులు చేస్తే టెండర్ల ప్రక్రియ నుంచి పనుల నిర్వహణ వరకు ఎక్కడా ఆలస్యం జరగదని అధికారులు భావిస్తున్నారు. దీనికి సంబంధించిన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి అందజేస్తారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు దీనిపై త్వరలోనే స్పష్టత వస్తుందని తెలిపారు ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉండగా.. తెలుగు రాష్ట్రాలు ముందున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రోడ్ల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.



# ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం జన్నరం శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగిందని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు సిపిఐ పార్టీ నాయకులు అజ్మీరా హరి సింగ్ నాయక్, పబ్బతి లక్ష్మణ్,ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి.అమరజీవి దొడ్డి కొమరయ్య స్తూపానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి జరిగిన సభా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్,బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బొట్టు సూరి,కార్యకర్తలు,గ్రామ ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.

# కాటన్ బాక్సుల్లో కార్మికుల శరీర భాగాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాశమైలారం సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలుడు సంభవించి సుమారు 51 మంది కార్మికులు మరణించారు, 33 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాదంలో మరణించిన వారి శరీర భాగాలను గుర్తించి, డీఎన్ఏ పరీక్షల కోసం తరలిస్తున్నారు. ఈ ఘటనపై బాధితుల కుటుంబాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిగాచీ యాజమాన్యం రూ.కోటి పరిహారం ప్రకటించినప్పటికీ, కంపెనీ ఎండీ స్పందించకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ ఘటన తెలంగాణ చరిత్రలోనే అత్యంత ఘోర ప్రమాదంగా నిలిచింది.

**అట్టపెట్టల్లో శరీర భాగాల తరలింపు..**

ఆశలు, కలలు, బంధాలు, నవ్వులు, సంతోషాలు, బాధలు ఇలా మనిషి జీవితంలోని ప్రతి భావోద్వేగం ఇప్పుడా బాక్సుల్లో విశ్రాంతి తీసుకుంటున్నాయి. ఓ కుటుంబానికి వెన్నెముకగా నిలిచిన వ్యక్తి శరీరం నేడు ఛిద్రమయ్యి.. ముక్కలుగా విడిపోయి.. ఇప్పుడిలా బాక్సుకు పరిమితమైంది. అవును మీరు చదివిందే నిజమే ఆ అట్టపెట్టెల్లో ఉన్నవి మనిషి శరీర భాగాలు. ఎవరివి అంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడులో.. ప్రాణాలు కోల్పోయిన కార్మికుల శరీర భాగాలు. మరి అవి ఇక్కడ ఎందుకు ఉన్నాయి అంటే.. పాశమైలారం సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలి పదుల సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. 30 మందికి పైగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పలువురి ఆచూకీ గల్లంతైంది. తెలంగాణ చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా నిలిచింది. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సిగాచీ యాజమాన్యం రూ.కోటి రూపాయల పరిహారం అందిస్తామని ప్రకటించింది. ప్రమాదం జరిగి దగ్గరదగ్గర వారం రోజులు కావొస్తున్నా.. మృతదేహాలను గుర్తించే పని ఇంకా పూర్తి కాలేదు. తమ వారి డెడ్‌బాడీల కోసం బాధితుల కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. ఈక్రమంలో ప్రమాద స్థలంలో లభ్యమైన శరీరీ భాగాలను ఇలా అట్టపెట్టెల్లో తరలిస్తున్నారు. వీటిని డీఎన్ఏ పరీక్షల కోసం తీసుకువచ్చారు. పరీక్షలు పూర్తైతే తప్ప.. ఆ శరీర భాగాలు ఎవరివో చెప్పడం కష్టం. అయితే చనిపోయిన వారి శరీర భాగాలను తీసుకురావడంపై ఆగ్రహం వ్యక్తం అవుతుంది. బతికున్నప్పుడంటే వారికి గౌరవం ఇవ్వలేదు.. కనీసం చనిపోయాకైనా.. వారి పార్థివ దేహాలను గౌరవించడం మనిషిగా మన కనీస భాధ్యత. దాన్ని విస్మరించి ఇలా ప్రవర్తించడం నిజంగానే హేయమైన చర్య అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

**మీకు కాళ్లు మొక్కుతా.. మా వాళ్ల శవాలనైనా ఇవ్వండి..**

సిగాచీ ప్రమాదంలో ఇప్పటి వరకు సుమారు 51 మరణించారని.. 33 మంది గాయపడ్డారని తెలుస్తోంది. అయితే ప్రమాద సమయంలో చాలా మంది గల్లంతయ్యారని.. దీంతో మొత్తం ఎంత మంది చనిపోయారనే దానిపై గందరగోళం ఏర్పడిందని అంటున్నారు. ఇప్పటికి కూడా ప్రమాద స్థలం నుంచి శరీర భాగాలను గుర్తించి.. డీఎన్ఏ టెస్టుల కోసం తీసుకువస్తున్నారు. ఇక సిగాచీ ప్రమాదం నేపథ్యంలో కంపెనీ యాజమాన్యంపై ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదంపై ఇప్పటి వరకు కూడా సిగాచీ ఎండీ ఒక్క ప్రకటన చేయలేదు. అసలు ఇక్కడకు రాలేదని తెలుస్తుంది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత పెద్ద ప్రమాదం జరిగి.. ఇంత మంది చనిపోతే... వీరికి కనీసం చీమ కుట్టినట్లుగా కూడా లేదా.. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే కదా ప్రమాద జరిగింది.. అయినా స్పందన లేకపోవడం ఏంటని బాధితుల కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
5.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుని సన్మానించిన కార్పొరేటర్ కళ్లెం



పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు రాంచందర్ రావు ని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ భాజపా శ్రేణులతో వారిని కలిసి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు గోవింద చారి, ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు జనార్దన్, మధు, సురేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాలా ఆక్రమణలపై హైడ్రా కోరాడ

### లింగంపల్లి నాలా ఆక్రమణల తొలగింపు

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

చెరువులు,కుంటలు, నాలాలపై నిర్మిస్తున్న ఆక్రమణలపై హైడ్రా అధికారులు కొరడా ఝుళిపిస్తున్న సంగతి తెలిసిందే.తాజాగా శుక్రవారం నల్లగండ్ల చెరువు నుండి చందానగర్ వరకు ఉన్న లింగంపల్లి నాలా వెంట వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చవేశారు. నాలా విస్తరణకు 16 మీటర్లుగా నిర్ణయించిన అధికారులు, అక్రమంగా నిర్మించిన కట్టడాలను నేలమట్టం చేశారు. హైదరాబాద్ నగరంలోని నాలాలపై నాలుగు నెలల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఉపేక్షించేది లేదని, వాటిని తక్షణమే తొలగిస్తామని చెప్పారు. ముఖ్యంగా వరద నీరు నిలిచిపోయే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు బయలుదేరిన పార్టీ శ్రేణులు

**దేవరుప్పుల, విశాలభారతి:**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని ఎల్బిస్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ కమిటి అధ్యక్షుల,క్రియాశీల కార్యకర్తల సమ్మేళన కార్యక్రమానికి విచ్చేయుచున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనే బహిరంగసభకు బయలుదేరిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# తడి. పొడి చెత్త సేకరణపై అవగాహన

**బోడుప్పల్, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన వందరోజుల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్, డబుల్ బెడ్ రూమ్ తదితర ప్రాంతాలలో తడి చెత్త.. పొడి చెత్తపై అవగాహన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక కమిషనర్ ఏ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించగాఈ కార్యక్రమానికి వార్డ్ ఆఫీసర్ కమలాకర్ హాజరై తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు హాజరయ్యారు.





# తాట్యీతండలో ఘనంగా పీరీల ఊరేగింపు

### మతమతాలకు అతీతంగా మొహరం ఉత్సవానికి జన హర్షం

**మహబూబాబాద్, విశాలభారతి:**

జిల్లా కురవి మండలంలోని తాట్యీతండ గ్రామంలో మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని పీరీల ఊరేగింపు ఉత్సాహభరితంగా, ఘనంగా కొనసాగుతోంది. గ్రామంలో వీధులలో పీరీలను ఊరేగిస్తూ, ప్రజలందరూ ఒక్కటై మతసామరస్యాన్ని చాటారు. ఈ ఊరేగింపులో గ్రామస్తులు కుల మతాలను మరిచి, మానవతా విలువలపై తమ భక్తి, శ్రద్ధలను చూపారు. పీరీల ముందు పూలు చల్లుతూ, దీపాలుతెచ్చి పూజలు చేస్తున్నారు. ముజావరి నేతృత్వంలో సాగిన ఈ కార్యక్రమంలో యువకులు బాలు, దేవా, ఉదయ్, భీముడు, శేఖర్, విశేష్ కుమార్, జీవన్, ప్రదీప్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు. పీరీలతో పాటు "యా హుస్సేన్" నినాదాలు ప్రతిధ్వనిస్తూ, ఊరేగింపు మార్గమంతా శాంతిమయ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు స్వయంగా ఏర్పాట్లు చేసి, భోజన విభాగాల ద్వారా భక్తులకు సేవలందించారు. మత భేదాలు లేకుండా హిందువులు, ముస్లిములు కలిసి మొహరంను జరుపుకోవడం తాట్యీతండ గ్రామానికి మోడల్ గ్రామంగా పేరొచ్చేలా చేసింది. గ్రామ యువత ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా నిర్వహిస్తూ, సమాజంలో ఐక్యతకు ప్రతీకగా నిలిచారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

### డప్పు మల్లికార్జున్ మాదిగ

**సికింద్రాబాద్, విశాలభారతి:**

జులై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని,పద్మ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు పండగ వాతావరణం కనబడేలా నిర్వహించుకుందాం అని ఎంఎస్ పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ న్యూఅశోక్ నగర్ బస్తీలో బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు చాలా గూడెం దేవేందర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగల లక్ష్య సాధనకై,ఎస్సీ వర్గీకరణకై మూడు దశాబ్దాలకుపైగా పోరాడి సాధించుకున్న



విజయం అన్నారు. జాతి అందుకుంటున్న ఈ శుభ సందర్భంగా జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవం ఘనంగా ప్రతి డివిజన్, బస్తీ లలోపండగ వాతావరణం కనబడేలా జరుపుకుందాం అన్నారు. అన్ని వేల సంవత్సరాలుగా అణిచివేతకు గురైన జాతి, కులం పేరు కూడా ధైర్యంగా చెప్పుకోలేని స్థితిలో ఉన్న జాతి, తమపై జరుగుతున్న అణిచివేతను ఎదుర్కోవడానికి తమ కులం పేరు ధైర్యంగా చెప్పుకోవడానికి ముందుకొచ్చిన దినం జులై 7 అని ఇంతటి ఘనత జాతికి సాధించి పెట్టిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి యా వ త్తు జాతికి తరపున పాదాభివందనాలు తెలియజేస్తూ, జులై 7న ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమానికి అండదండలు అందించిన అగ్రకులాల, బీసీ, ఎస్సీ, ఎస్టీ, కుల సంఘాల పెద్దలకు డివిజన్ వార్డ్ మెంబర్లను స్థానిక కార్పొరేటర్ ని ఆహ్వానించి ఘనంగా సన్మానించడం జరుగుతుందని అని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల రుద్ర మాదిగ , తుమ్మల శివప్రసాద్ మాదిగ, డప్పు మహేష్ మాదిగ, ఐతప్పక హరి మాదిగ, రజక సంఘం నాయకులు నారాయణ, నాయిబ్రహ్మ నాయకులు అరవింద్, మధు వీరభద్ర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సుదర్శన హోమం





### ఆలయ చైర్మన్ నెల్లూరి రాజు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

శ్రీశ్రీశ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో( గౌరెల్లి గుట్ట) స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం ఎనిమిది గంటల సమయంలో లక్ష్మీ నరసింహ స్వామి వారికి అభిషేకం సుదర్శన హోమం కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరు రాజు తెలిపారు, ఇట్టి కార్యక్రమానికి సమస్త గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు అన్ని పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా సంఘ నాయకురాలు యువజన సంఘాల నాయకులు యువకులు ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విచ్చేసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నీడూరు రాజు,గ్యార దివ్యదాస్, చిట్టిగారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుండి పడి గీతకార్మికుడు మృతి

### పోల్కంపల్లి గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

తాటి కల్లు కోసం తాటి చెట్టు పైకి ఎక్కిన వ్యక్తి జారి పడడంతో మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం, పోల్కంపల్లికి చెందిన గుండ్ల జంగయ్య (56) తాటి కల్లు అమ్మకమే జీవనాధారంగా జీవిస్తూ వచ్చాడు. ఎప్పటిలాగే కల్లు కోసం చెట్టెక్కిన జంగయ్య ప్రమాదవశాత్తు జారి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్ళే ప్రయత్నం చేశారు. అయితే, మార్గమధ్యలోనే జంగయ్య



తుదిశ్వాస విడిచాడు. మృతుడికి భార్య జంగమ్మ, కుమారుడు అనిల్ కుమార్, వివాహమైన కుమార్తె ఉన్నారు. కుమార్తెకు ముగ్గురు పిల్లలు ఉండగా, ఆమె భర్త ఇప్పుడే మృతిచెందగా కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కుమారుడు అనిల్ కుమార్కి ఇంకా వివాహం జరగలేదు. జంగయ్య మృతి తో పోల్కంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# ధర్మ సమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ

**ఆర్మూర్, విశాలభారతి:**

ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా. విశారాదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నందిపేట్ మండల కేంద్రంలో డిఎస్పి గద్దెను నిర్మించి శుక్రవారం ఘనంగా జెండాను ఆవిష్కరించారు. బిసి ఎస్సి, ఎస్టీల రాజ్యాధికార సాధన కోసం విశారదన్ ఆధ్వర్యంలో మేధావులు విద్యావంతులు కలిసి బీసీ ఎస్సీ ఎస్టీల జేఏసీ ఏర్పాటు చేసుకుని ఒక లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రీజినల్ ఇన్చార్జ్ సుమన్, రాష్ట్ర నాయకులు ప్రేమ్, జిల్లా అధ్యక్షులు మహిపాల్, మండల నాయకులు భూమేష్, శ్రీకాంత్, వికాస్, విక్రమ్, గంగాధర్, రాము, అనిల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివరావును వెంటనే కోర్టులో హాజరు పర్చాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక.

**మహబూబాబాద్, విశాలభారతి:**

గుంటూరు జిల్లా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు సాంబశివరావు (పాపారావు) ను కొందరు ద్రోహులు ఇచ్చిన సమాచారంతో శుక్రవారం ఉదయం విజయవాడలో అక్రమంగా అరెస్ట్ చేశారు. తను గత 20సంవత్సరాలుగా ప్రజలకోసం రహస్య గా పనిచేస్తున్న నాయకుడు. రైతు కూలీలకు అండగా ఉంటు పదుల గ్రామాలు కట్టించాడు. భూమి లేని పేదలకు భూములు పంచి పెట్టాడు. చంద్రబాబు నాయుడు, నరేంద్రమోడీ ప్రభుత్వాలు ప్రజా నాయకులను, ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. తనపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టింది, సాంబశివరావు ప్రభుత్వం నుండి అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నాడు. నిరంతరం దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాలను, అక్రమాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రజలను సమీకరించి అనేక పోరాటాలు నిర్వహించాడు. నిరంతరం ప్రజలకోసం పనిచేస్తున్న ప్రజా నాయకుడు సాంబశివరావు అక్రమ అరెస్టు ను ప్రజలు,



CPI (M-L) NEW DEMOCRACY
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
Telangana State Committee
CP Bhavan, Vidyanagar Railway Station Road, Vidyanagar, Hyderabad - 500044.
రాష్ట్ర కార్యదర్శి : అశోక్
Date 04-07-2025
పత్రికా ప్రకటన

సాంబశివరావు (పాపారావు) ను వెంటనే కోర్టులో హాజరు పర్చాలి!

CPI (ML) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్.

గుంటూరు జిల్లా CPI (ML) న్యూ డెమోక్రసీ కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకులు,కేంద్ర కమిటీ సభ్యులు సాంబశివరావు (పాపారావు) ను కొందరు ద్రోహుల ఇచ్చిన సమాచారంతో ఈరోజు ఉదయం విజయవాడలో అక్రమంగా అరెస్ట్ చేశారు. తను గత 20సంవత్సరాలుగా ప్రజలకోసం రహస్య గా పనిచేస్తున్న నాయకుడు. రైతు కూలీలకు అండగా ఉంటు పదుల గ్రామాలు కట్టించాడు. భూమి లేని పేదలకు భూములు పంచి పెట్టాడు. చంద్రబాబు నాయుడు, నరేంద్రమోడీ ప్రభుత్వాలు ప్రజా నాయకులను, ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. తనపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టింది, సాంబశివరావు ప్రభుత్వం నుండి అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నాడు. నిరంతరం దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాలను, అక్రమాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రజలను సమీకరించి అనేక పోరాటాలు నిర్వహించాడు. నిరంతరం ప్రజలకోసం పనిచేస్తున్న ప్రజా నాయకుడు సాంబశివరావు అక్రమ అరెస్టు ను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని, అక్రమంగా అరెస్టు చేసిన సాంబశివరావు కు ఎలాంటి హాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పర్చాలని అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అశోక్
రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్రకమిటీ
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని, అక్రమంగా అరెస్టు చేసిన సాంబశివరావు కు ఎలాంటి హాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పర్చాలని అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# ఘనంగా నిర్వహించిన ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలకేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ మండల నాయకులు, అభిమానులు. అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్,మాజీ జిసిసి చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్,ప్రధాన కార్యదర్శి చింత రవి,యూత్ నియోజక వర్గ అధ్యక్షుడు గడ్డం రాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య,మండల నాయకులు ఏల సుందర్,కారుపోతుల బిక్షపతి,జోగు సోమనర్సయ్య,వంగ అర్జున్,కోతి ప్రవీణ్,ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు, వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
5.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**సికింద్రాబాద్, విశాలభారతి:** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన నసీమునిషా బేగంకు ముఖ్యమంత్రి సహ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కును) సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. సికింద్రాబాద్ లో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారుకు చెక్కును అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అమర్నాథ్ గౌడ్, అనిల్ కుమార్, బ్రహ్మజీ, మహేందర్, అబ్దుల్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం

### బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని రాజేంద్ర నగర్ నియోజక వర్గ బిజెపి ఇన్చార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని భవాని కాలనీలో ఇటీవల దెబ్బతిన సీసీ రోడ్లు, నూతన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, డ్యామేజ్ అయిన మ్యాన్ హోల్స్ కవర్ కి సంబంధించిన పనులను జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్బి అధికారులతో కలిసి పరిశీలించారు. తరువాత తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. %ఎ%ఈ కార్యక్రమంలో నాయకులు నారోతం రెడ్డి చక్రధర్, లక్ష్మణ్, రూపేష్, సత్యనారాయణ, రెడ్డి బాలరాజ్, సురేష్ ముదిరాజ్, రఘు ముదిరాజ్ వందనం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీ స్టేడియం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తలపెట్టిన సామాజిక న్యాయ సభకు కంటెస్టెడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళేందు ఇలాంటి సభలు దోహదపడతాయని తెలిపారు.సభకు వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనిల్ కుమార్, మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, షకీల్, రవి శంకర్ అభిషేక్, బ్రహ్మజీ, బబ్లూ, చక్రం, గంట రాజు, అనంత్, శ్రీనివాస్ ఉన్నారు.

# చట్టం దృష్టిలో అందరు సమానమే

### కీసర తహసీల్దార్ అశోక్ కుమార్

### కాంగ్రెస్ నాయకుడిపై కూడా లక్ష రూపాయలు ఫైన్ వేసిన తహసీల్దార్

**కీసర,విశాలభారతి:**



చిర్యాల్ రెవెన్యూ పరిధిలో బుధవారం ఆధారశ్రీ శ్రీనివాస్ నగర్,ప్రవీణ్ నగర్ లే ఔట్ లో అక్రమ మట్టి తరలించిన వాహనాలకు శుక్రవారం లక్ష రూపాయలు ఫైన్ వేసిన కీసర తహసీల్దార్ అశోక్ కుమార్.మండలంలో ఇప్పటికే అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన పలువురు పై ఫైన్లు వేయడం జరిగింది.ఈ సంధర్భంగా తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్కరు అక్రమ మట్టి తవ్వకాలు జరిపితే ఊరుకునే ప్రశేక్తి లేదు అని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు సైతం వదలని కీసర తహసీల్దార్ అశోక్ కుమార.చట్టం దృష్టిలో అందరు సమానమే నేరం చేస్తే శిక్ష అనుభవించాల్సిందే అని అన్నారు.



# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులేనా?

### అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### తుమ్మల నాగరాజు రెడ్డి బిఆర్యస్ యూత్ మండల అధ్యక్షులు

**చిట్యాల, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ అఖిల పక్షం యువజన సంఘ ఆధ్వర్యంలో సెక్రెటరీ ఏరియా ముందు నిరసనకు పిలుపు సందర్భంగా మండలంలోని యువజన నాయకులను ముందస్తు అక్రమ అరెస్ట్ లను బి ఆర్ యస్ పార్టీ యువత ఆధ్వర్యంలో తీవ్రంగా కండిస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తుంది.ఇలాంటి అక్రమ అరెస్ట్ లకు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమాజాన్ని భయభ్రాంతులకు గురించేస్తుంది. తెలంగాణ యువతకు ఒక సంవత్సరంలోనే లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తా అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు అడుగుతే అరెస్టుల పేరుతో బెదిరించడం ఒక హేయమైన చెర్య,నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు బి ఆర్ యస్ పార్టీ తరుపున పోరాడతాం అని ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసెక్తే లేదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వద్దె గాని మహేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విట్టా రమేష్,డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు అవిశెట్టి కిరణ్, డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యుడు గోల్డ్ సాయి కిరణ్ బూరుగు కృష్ణ మరియు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



మహనీయుల జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు వెళ్ళాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తెలిపారు. శుక్రవారం ఆదిభట్ల మున్సిపాలిటీ లోని కొంగర జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొని కొణిజెటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా కొంత కాలం తన సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకటేశ్వర రావు,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి సునీల్, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు అండగా ఉంటాము

### తీన్మార్ మల్లన్న

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**



నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్లో గౌలిదొడ్డి బసవతారక నగర్లోని సర్వే నెం. 36, 37 లోని ప్రభుత్వ భూమిపై గత 30 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల స్థానిక ప్రజా ప్రతినిధుల ఆదేశాలతో ఈ గుడిసెలు తొలగించిన ఘటనపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. ఈ విషయం పై బాధితుల కోరిక పై ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న గురువారం రోజు బసవ తారక్ నగర్ ను సందర్శించి బాధితులకు అండగా నిలిచి మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే స్పందించారు. స్థానికంగా కబ్జాకు గురైన ఇళ్ల స్థలాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం బాధితులతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, వారి సమస్యలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జెపిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్,బిసి పొలిటికల్ జె.ఏ సి సమన్వయకర్త బండారపు నర్సయ్య, బిసి జెపిసి నాయకులు తిరమని నాగరాజు, శేరిలింగంపల్లి నాయకులు అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, ముద్దంగుల తిరుపతి, సీనియర్ నాయకులు కృష్ణ, సలహాదారుడు అర్. కే. సాయన్న, మహిళా నాయకురాలు సరోజనమ్మ, సంగమ్మ, లింగంపల్లి అధ్యక్షురాలు అనిత, నాగమణి, విజయలక్ష్మి, పుణ్యమ్మ, సునంద స్థానిక బిసి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద బోధనలు ఆదర్శనీయం

### బీవీపీ సంస్కార్ కన్వినర్ చినుకని యువరాజు



**చౌటుప్పల్, విశాలభారతి:** యువతలో స్ఫూర్తి నింపే స్వామివివేకానంద బోధనలు నిరంతరం ఆదర్శనీయమని భారత్ వికాస్ పరిషత్ కొమురంభీమ్ శాఖ సంస్కార్ కన్వినర్ చినుకని చినుకని యువరాజు పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్ కొమరం భీం బ్రాంచ్ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వేదికపై భారత ఆధ్యాత్మిక గొప్పదనం చాటిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా పురపాలక పరిధిలోని తంగడపల్లిలో గల స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మికవేత్త, యువతకు మార్గదర్శకుడని అన్నారు. స్వామి వివేకానంద జీవితం ఆత్మబలంతో కూడిన సందేశాలు ప్రతి యువకుల్ని మార్గదర్శనం చేస్తాయని తెలిపారు. ప్రపంచ వేదిక వి భారత ఆధ్యాత్మిక గొప్పదాన్ని చాటిన మహెూన్నత వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికత గొప్పతనాన్ని, యువతలో స్ఫూర్తి నింపే ఆయన బోధనలు ఎప్పటికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్, కార్యదర్శి నేదనూరి గణేష్,రాచమల్ల వెంకన్న, బొల్లమోని శ్రీశైలం, గట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కొత్త ఆశగా రమ్య ఆర్గానిక్ ఫర్టిలైజర్







**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లాలో రసాయన ఎరువుల వాడకంతో భూమి సారత తగ్గిపోతున్న సందర్భంలో, రమ్య రూపొందించిన ఆర్గానిక్ ఫర్టిలైజర్ రైతులకు ఆశాజ్యోతిగా మారుతోంది. సముద్రపు పాచు, వేపనూనె, నిమ్మ ఆకులతో తయారైన ఈ ఫార్ములా, పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తూ భూమి జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తుంది. వారం రోజుల్లోనే మొక్కల ఆకుల రంగు ఆకుపచ్చగా మారి, పిల్లకల సమస్యలు తగ్గుతాయని రైతులు చెబుతున్నారు. ఈ గ్రాన్యూల్స్ వాడితే మొక్కలు గట్టిగా పెరిగి, పుష్పించడంతోపాటు పంట దిగుబడిలో వృద్ధి కనిపిస్తోంది. వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, పూల చెట్లు వంటి అన్ని పంటలకు ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది. కాయల రుచి, నిల్వకాలం మెరుగవ్వడంతో మార్కెట్లో ధరలు కూడా పెరుగుతున్నాయి. భూమిని జీవవంతం చేస్తూ, సేంద్రీయ పద్ధతులవైపు రైతులను మరలిస్తోందీ ఆవిష్కరణ. ఈ ప్రొడక్ట్ కావాలంటే 72072 97401 నంబరును సంప్రదించగలరని రమ్య తెలిపారు.



### సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్థంతి వేడుకలు

**బోడుప్పల్, విశాలభారతి:**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీ చౌరస్తాలో మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షతన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు జరిగిన కార్యక్రమానికి రచ్చ కిషన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మరియు బాపిరాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరుడై స్ఫూర్తినిచ్చిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని తెలిపారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, జి నాగరాజు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బికేయంయు మండల కార్యదర్శి, అధ్యక్షులు కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారు, నర్సమ్మ, భారతి, మణెమ్మ, మేకల లక్ష్మి, సత్తమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రోడ్డు దాటుతుండగా వాహనం ఢీ కొని మహిళ మృతి

### లక్ష్మా రెడ్డి పాలెం హనుమాన్ ఆలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రోడ్డు దాటుతోండగా వాహనం ఢీ కొని మహిళ మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్ పేటకు చెందిన కొమ్మ అలివేలు(60) భర్త మల్లయ్య నిన్న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో లక్ష్మారెడ్డి పాలెం హనుమాన్ ఆలయం సమీపంలో రోడ్డు దాటుతుండగా అదే సమయంలో విజయవాడ నుండి హైదరాబాదుకు ప్రయాణిస్తున్న అశోక్ లీలాండ్ మినీ వ్యాన్ %ు+12ు%5671 బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలైంది. పెట్రోలింగ్ మొబైల్-%శ్రీశ్రీ% కి దయాల్ 100కాల్ ద్వారా సమాచారం అందుకున్న హయత్ నగర్ పోలీసులు గాయపడిన మహిళను మెరుగైన చికిత్స కోసం స్థానిక సన్రైజర్ హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో వృదురాలు మరణించిందని హాస్పిటల్ వర్గాలు తెలిపాయని అన్నారు, భాదితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు.

### సభకు తరలి వెళ్ళిన మంత్రి ఉత్తమ్

**సికింద్రాబాద్, విశాలభారతి:**



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న సామాజిక న్యాయ సమరభేరి సభకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి అదం సంతోష్ కుమార్ తరలివెళ్ళారు.